ప్రజాశక్తి

సోమవారం 19 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

చినుకు జాడేదీ?

వర్షం కోసం అన్నదాతల ఎదురుచూపులు

ప్రజాశక్తి-కంచికచర్ల

రుతుపవనాలు రాక ఆలస్యం కావటంతో ఈ ఏడాది చినుకు జాడ లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. నైరుతి రుతుపవనాలు దోబూచులాడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు వారాలు దాటుతున్నా తొలకరి పలకరించడం లేదు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఎండలు దంచి కొడుతుండడంతో ప్రజలు ఇవేమీ ఎండలు బాబోయ్ అంటూ తలలు పట్టుకుంటున్నారు. రోహిణి కార్తె ముగిసి మృగశిర కార్తె ప్రారంభమైంది. ఈ నెల తొలి రోజుల్లోనే రాష్ట్రంలోకి ప్రవేశించాల్సిన రుతుపవనాలు 20 రోజులు దాటినా ఇప్పటి వరకు రాలేదు. పడమటి గాడ్పు వీస్తుండటంతో పాటు గుజరాత్‌లో తుఫాన్ ప్రభావంతో రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించటం ఆలస్యమైందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఏటేటా మృగశిర కార్తె నుంచే వర్షాలు కురుస్తాయి. కానీ ఈసారి చినుకు జాడ లేదు. జిల్లాలో 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండల తాకిడికి జనం విల విల్లాడిపోతున్నారు. వాతావరణం ఎప్పుడు చల్లబడుతుందా, ఎప్పుడు వర్షాలు కురుస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రైతులు మెట్ట పొలాలు ట్రాక్టర్లు, అరకలతో దుక్కులు దున్ని పొలాలు తొలకరి సాగుకు సిద్ధం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 2.75 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా ఈ ఏడాది ఇప్పటి వరకు విత్తనం విత్త లేదు. 1.60 లక్షల ఎకరాలు మెట్ట, 1.25 లక్షల ఎకరాల్లో మాగాణి ఈ ఏడాది సాధారణ సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది ఎన్టీఆర్ జిల్లాలో 42,604 హెక్టార్లలో పత్తి, 3321 హెక్టార్లలో పెసర, 3345 హెక్టార్లలో మొక్కజొన్న, 1296 హెక్టార్లలో మినుము, పంటతో పాటు పసుపు, కంద, కూరగాయలు, ఇతర పంటలతో పాటు. 52 వేల హెక్టార్లలో వరి పంట సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా రూపొందించారు. ఏటేటా జూన్ రెండో వారం నాటికి మెట్ట పంటలు పెసర, మినుము, మొక్కజొన్న, నువ్వుతో పాటు ప్రధాన వాణిజ్య పంటగా పత్తి తదితర పంటలు సాగుచేసేవారు. విత్తనాలు మొలకెత్తేవి. ఈ సమయంలో మెట్ట పంటల్లో కూలీలతో కలుపు తీయించటం, అరకలతో పైపాటు చేయిస్తూ రైతులు పొలం పనుల్లో బిజీగా ఉండేవారు. కూలీలకు కూడా పనులు దొరికేవి. ఈ ఏడాది చినుకు జాడ లేకపోవటంతో తొలకరి పంట సాగయ్యేనా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఆకాశం వైపు చూస్తూ వర్షం వస్తుందా? అని ఆశతో ఎదురు చూస్తున్నారు.

విద్యుత్ పోరుబాటలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

కార్పొరేట్ల కోసమే ప్రజలపై భారాలు

'విద్యుత్ పోరుబాట'లో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-విజయవాడ, సింగ్‌నగర్

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన విద్యుత్ పోరుబాట ఆదివారం ప్రారంభమైంది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 62, 63 డివిజన్లు ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాల్లో, కృష్ణలంక రాణిగారితోట తదితర ప్రాంతాల్లో సిపిఎం నేతలు పర్యటించి విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని ప్రజలను కోరారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. సెంట్రల్ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ బిల్లులపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. పెరిగిన భారాలతో జీవనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీల విషయంలో సిఎం జగన్ నమ్మకద్రోహం చేశారని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 200 యూనిట్లలోపు వినియోగించే వారందరికీ ఉచిత విద్యుత్ అని నమ్మించి దగా చేశారన్నారు. భూపత్రాలపైన, విద్యార్థుల స్కూలు బ్యాగులపైన, పుస్తకాల పైన తన బొమ్మలు వేసుకున్న సిఎం పెరిగిన విద్యుత్ బిల్లులపై వేసుకునే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి సంస్కరణల పేరుతో చట్టాలు తెస్తుందని, దీనిని జగన్ వ్యతిరేకించకుండా మోడీ ప్రభుత్వానికి లొంగిపోయారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలపై విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలను మోపాయన్నారు. సర్దుబాటు ఛార్జీల విధానమే ప్రమాదకరమని, దీన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల ఖజానా నింపడానికే సామాన్యులపై భారాలు (మిగతా 6లో)

ఉప్పాల కుటుంబానికి అండగా ఉంటా

రాంప్రసాద్ భౌతికకాయానికి సిఎం వైఎస్ జగన్ నివాళి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, పెడన, గుడ్లవల్లేరు

వైసిపి సీనియర్ నాయకుడు ఉప్పాల రాంప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి సీనియర్ నాయకుడు ఉప్పాల రామ్‌ప్రసాద్ (68) శనివారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సిఎం వైఎస్ జగన్ పెడన మండలం కూడూరు గ్రామంలోని ఆయన స్వగృహానికి వచ్చి భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు వైసిపి బలోపేతానికి రాంప్రసాద్ ఎంతో కృషి చేశారన్నారు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా తమ పార్టీకి అనేక సేవలను రాంప్రసాద్ అందించారని తెలిపారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేనందుకు చాలా బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తాడేపల్లి నివాసం నుండి హెలికాప్టర్లో బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు పెడన మండలం కూడూరు పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్నారు. డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఉప్పాల హారిక మామ ఉప్పాల రామ్‌ప్రసాద్(60) నివాసంలో ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. రాంప్రసాద్ సతీమణి, తనయుడు రాము, ఆయన సతీమణి, జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాంప్రసాద్ కుమార్తెలు అనురాధ, అనిత తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ముఖ్యమంత్రి మధ్యాహ్నం 12.55 గంటలకు హెలికాప్టర్లో తాడేపల్లి బయలుదేరి వెళ్లారు.

మంత్రి జోగి రమేష్, మోషేన్‌రాజు నివాళి

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర శాసనమండలి సభాపతి మోషేన్ రాజు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశీల రఘురాం, శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని, కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని, దూలం నాగేశ్వరరావు, వల్లభనేని వంశీ మోహన్, సింహాద్రి రమేష్ బాబు, రక్షణ నిధి, డి ఐ జి అశోక్ కుమార్ ,జిల్లా ఎస్పీ పి జాషువా, ఆర్టీసీ జోనల్ చైర్పర్సన్ తాతినేని పద్మావతి, మచిలీపట్నం నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు కవిత, సూరిబాబు, వివిధ మండలాల ఎంపీపీలు జడ్పీటీసీలు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

కూడూరులో విషాద ఛాయలు

రాంప్రసాద్ మృతితో కూడూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. భౌతికకాయంపై పూలమాలలు (మిగతా 6లో)

ప్రభుత్వాల విధానాలతో కార్పొరేట్ల చేతుల్లో ప్రజారోగ్యం

... వార్త 8లో

ఆగస్టులో టిడ్కో గృహాల పంపిణీ

• 3,209 గృహాలు పూర్తి, నిర్మాణ దశలో 6,576 • విఎంసి యుసిడి పిఒ శకుంతల

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న జగనన్న హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా వచ్చే ఆగస్టు మాసంలో విజయవాడలో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని నగరపాలక సంస్థ యుసిడి పిఒ కె.శకుంతల తెలిపారు. జక్కంపూడి-షాబాద్, వేమవరం ఏరియాల్లో నిర్మించిన టిడ్కో గృహాల పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు ఆమె వివరించారు. గృహ సదుపాయంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పన కూడా ఉంటాయన్నారు. కొన్ని గృహాల నిర్మాణాలు పూర్తి కాగా, మరికొన్ని గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. అన్ని రకాలుగా గృహాలన్నింటినీ పూర్తి చేసిన తరువాత లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందన్నారు. టిడ్కో గృహాలు, వివిధ సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై ఆమె ప్రజాశక్తికి పలు విషయాలు తెలిపారు.

ప్రశ్న: విజయవాడ నగరంలో టిడ్కో గృహాల కేటాయింపు ఎప్పుడు ఉంటుంది?

జవాబు: వచ్చే ఆగస్టు మాసంలో సదరు లబ్ధిదారులకు టిడ్కో గృహాలను

కేటాయించవచ్చు.

ప్రశ్న: ప్రస్తుతం నిర్మాణాలు పూర్తి అయ్యి ప్రారంభానికి రెడీగా ఉన్న గృహాలెన్ని?

జవాబు: ఇప్పటికే 3,209 గృహాల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వీటికి సదరు లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేయడం జరిగింది.

ప్రశ్న: ఇంకా ఎన్ని గృహాల నిర్మాణాలు కంప్లీట్ కావాల్సి ఉంది?

జవాబు: 6,576 టిడ్కో గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

ప్రశ్న: జక్కంపూడి-షాబాద్, వేమవరం ఏరియాల్లో ఎన్ని బ్లాక్‌లు, బ్లాక్‌కు ఎన్ని గృహాలు?

జవాబు: మొత్తం 137 బ్లాక్‌లు కాగా, ఒక్కొక్క బ్లాక్‌కు 48 గృహాలు (యూనిట్లు) ఉంటాయి.

ప్రశ్న: ఈ గృహాల మౌలిక సదుపాయాల పరిస్థితి ఎలా ఉంది?

జవాబు: మంచినీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, విద్యా, వైద్య సంస్థల ఏర్పాటు వంటి

మౌలిక సదుపాయాల కల్పనకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

ప్రశ్న: టిడ్కో గృహాలు మంజూరు కాని సదరు లబ్ధిదారులు గతంలో చెల్లించిన డబ్బు తిరిగి ఎంత మందికి చెల్లింపులు జరిగాయి.?

జవాబు: ప్రస్తుతం వరకు 3,500 మందికి రూ.11.50 కోట్లు మేర చెల్లింపులు జరగగా, ఇంకా 1450 మంది లబ్ధిదారులకు రూ.4.5 కోట్లు చెల్లించాల్సి ఉంది. వీరికి (మిగతా 6లో)

విద్యుత్ భారాలను తిప్పికొడతాం

- సిపిఎం ఇంటింటి ప్రచారంలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50, 54,55 డివిజన్‌లలో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాలను వ్యతిరేకిస్తూ ఆదివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పలువురికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేయటం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వం దొడ్డిదారిన సర్దుబాటు చార్జీల పేరుతో ఇచ్చిన విద్యుత్ బిల్లులు షాక్ కొడుతున్నాయని మండిపడ్డారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి రూ. 1400 కోట్లు ప్రజలపై భారం మోపారని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ఆదానీ తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దీనికి కేంద్రలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకొనే వరకూ వైసిపి ప్రజాప్రతినిధులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధిక విద్యుత్ బిల్లులపై వీది వీధినా నిరసనలు తెలియజేయాలని, సిపిఎం, ఎర్రజెండా ప్రజలకు అండగా నిలుస్తుందని, పోరాడుతుందని హామీ ఇచ్చారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ విద్యుత్ పేరుతో నిలువు దోపిడీ చేస్తూ, సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఈనెల 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాల్లో ప్రజలందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు జి ఆదిలక్ష్మి, సూరిబాబు, విజయలక్ష్మి, జి వెంకట్రావు, జి సుబ్బారెడ్డి, స్వప్న మంగ, ఉష, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు డివి కృష్ణ, బోయి సత్యబాబు

26 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- కంచికచర్ల : రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న బొలేరో వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు కథనం మేరకు కంచికచర్ల మండలం కీసర గ్రామంలో పోలీసులు శనివారం రాత్రి గస్తీ తిరుగుతున్నారు. మండలం లోని పెండ్యాల గ్రామం నుండి బొలేరో వాహనం లో గండేపల్లి సమీపంలో గల ఓ ఫ్యాక్టరీకి రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో మాటువేసి ను పోలీసులు ఆదివారం తెల్లవారుజామున సమయంలో 26 రేషన్ రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న బొలేరో వాహనాన్ని పట్టుకుని, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పట్టబడిన రేషన్ బియ్యం తో పాటు బొలేరో వాహనాన్ని సీజ్ చేసి, పట్టుబడిన వ్యక్తి ని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎంఇఒ-2గా బాలు నియామకం

ప్రజాశక్తి-మైలవరం : మండల విద్యా శాఖాధికారి-2గా ఎల్.బాలు కౌన్సెలింగ్ ద్వారా నియమితులయ్యారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించే క్రమంలో కొత్తగా మండలాని ఇద్దరు విద్యా శాఖ అధికారుల నియామకాలు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఆదివారం కౌన్సిలింగ్ ద్వారా ఎంఇఓ-2 లను ఎంపిక చేసారు.స్థానిక ఎస్.వి. ఆర్.జి నర్సింహారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎల్.బాలుని కౌన్సెలింగ్ లో ఎంఇఓ-2గా నిర్ణయించారు. ఆయనకు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి విశేషంగా కషి చేస్తున్నారని జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ షేక్ జుబెర్ పేర్కొన్నారు. మండలంలోని ముక్త్యాల గ్రామం అక్సా మసీదు నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సూచనల మేరకు హర్ దిల్ మే వైయస్సార్ - హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో భాగంగా ముస్లిం పెద్దలు మసీద్ ప్రముఖులతో జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ షేక్ జుబెర్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర చరిత్రలోనే మునిపెన్నడు లేనివిధంగా జగనన్న ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ షాబుద్దీన్, మసీద్ ప్రెసిడెంట్ షేక్ బాషా, సెక్రటరీ మీరా సాహెబ్, నాగుల్ మీరా, యాసీన్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పవర్ శ్రీ మహానందీశ్వర స్వామి కోలాట బంద కళాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. వెంకిపాటి సుబ్రహ్మణ్యం అభినందిస్తూ డ్రస్సులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో కోలాట బందం గురువులు వజ్ర కుమార్, గరికపాటి నానయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి పరామర్శ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన చాట్ల చంటి ఇటీవల ప్రమాదంలో గాయపడి విజయవాడ హెల్ప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఆదివారం వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ ప్రమాద బాధితుడైన చంటిని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా అందవలసిన అన్ని విధాలా సహాయం అందజేసినట్లు వైయస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ తెలియజేశారు.

జగన్ పాలనలో చదువుల విప్లవం : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చదువుల విప్లవం తీసుకువచ్చారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శనివారం రాత్రి జగ్గయ్యపేట పట్టణం స్వగహంలో జరిగిన కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన ఆడోతు వంశీకష్ణ కష్ణాజిల్లా మోపిదేవి మండలం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 953 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా ఉదయభాను... వంశీకష్ణను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, విద్యార్థులను ప్రోత్సహించి వారికి సమాజంలో మంచి గౌరవ ప్రతిష్టలు పెంచేందుకే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు

అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులకు పాఠశాలలో అన్ని సదుపాయాలను సమకూర్చి విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, పెంటి శ్రీనివాస్, అగ్రహారం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

21న డిగ్రీ ఆనర్స్‌పై కేబీఎన్‌లో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన డిగ్రీ ఆనర్స్, సింగిల్ మేజర్ సబ్జెక్ట్‌పై అవగాహనా సదస్సును నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా 2023 -24 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ ఆనర్స్ సబ్జెక్ట్‌లను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సుతో పాటుగా అనేక నూతన మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే. రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయా నూతన విద్యా విధానంపై అవగాహన కల్పిస్తారని వివరించారు. ఈ సదస్సుకు ఎవరైనా హాజరు కావచ్చుని, ముఖ్యంగా డిగ్రీలో చేరేందుకు ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావాలని సూచించారు.

అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-మైలవరం : జి.కొండూరు మండలం చిన్న నందిగామ గ్రామ పెద్ద చెరువును దొడ్డిదారిన అనుమతులు పేరుతో వైసీపీ నాయకులు ఇష్టనుసారంగా మట్టి తవ్వకాలు చేపట్టి రవాణా చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ గ్రామంలోని పలువురు రైతుల పేరుతో 10 వేల క్యూబిక్ మీటర్ల మట్టి రవాణాకు రెవిన్యూ అధికారులు 10 వేల క్యూబిక్ మీటర్లు మట్టిని తవ్వుకునేందుకు అనుమతులు ఇచ్చారని,కానీ నిబంధనలకు విరుద్ధంగా అదనంగా మరో 25 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి,అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపించారు. చెరువులో 10 అడుగుల లోతులో మట్టిని తవ్విన కారణంగా అంతా గోతులమయంగా తయారైందన్నారు. బుడమేరు వరద వెళ్లే వాగును సైతం ఆక్రమించి మట్టి నిల్వ చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన రైతులు.మట్టి తోలకాలతో గ్రామంలో అశాంతి వాతావరణం సష్టించి, గొడవలు పెడుతున్నారని సర్పంచ్, మాజీ ఏ ఎం సి చైర్మన్ దనేకుల సాంబశివరావు (బుల్లిబాబు)ఆరోపించారు. రెవిన్యూ, మైనింగ్ శాఖల ఉన్నతధికారులు స్పందించి పొలాల్లో,పోరంబోకు భూముల్లో నిల్వ చేసిన వేల ట్రిప్పుల మట్టిని సీజ్ చేయాలని రైతులు కోరుతున్నారు.

ముమ్మరంగా మెరక పనులు

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు గ్రామంలో గల118 ప్లాట్లు గల జగనన్న హౌసింగ్ లేఅవుట్ నందు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ చొరవతో మెరక పనులు నిమిత్తం రూ.33.00 లక్షలు కలెక్టర్ ద్వారా మంజూరు చేశారు. లే - అవుట్ పనులు పరిశీలనా లో భాగంగా వారి సూచనల ననుసరించి శర వేగంగా మెరక పనులు పూర్తిచేయాలని గుత్తేదారునికి ఎంపీడీవో జి ఎస్ ఎస్ వి

శేషగిరిరావు తెలియజేశారు. లేఅవుట్ నందు ఇల్లు నిర్మాణం కొరకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని త్వరలో మండల పరిషత్ నిధులనుండి 10 లక్షల రూపాయలతో మంచినీరు బోరు కూడా ప్రారంభిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. అలాగే విద్యుత్ సౌకర్యం కూడా త్వరలో ప్రారంభిస్తామని పూర్తి వసతులు కల్పించడం పై ఎమ్మెల్యే గారి ఆదేశాలతో దష్టి సారించామని ఎంపీడీవో తెలిపారు.

అమర్నాథ్ హత్యను నిరసిస్తూ ఆందోళన

ప్రజాశక్తి-మైలవరం : అమర్నాథ్ హత్యను నిరసనగా ఆదివారం బోసుబొమ్మ సెంటర్లో తెలుగు యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు లంకా లితిష్, సీనియర్ మైనారిటీ నాయకులు షేక్ జానీ ఆధ్వర్యంలో కొద్దిసేపు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమాయకులపై దౌర్జన్యాలు, హత్యాకాండలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో అసలు లా-అండ్ ఆర్డర్ ఉందా? చట్టాలు సక్రమంగా అమలవు తున్నాయా అని ప్రశ్నించారు. బీసీలకు రక్షణ కరువైందని, విద్యార్థిని సజీవ దహనం కేసులో నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి డిమాండ్ చేశారు. మైలవరం తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : వైసీపి వర్గీయుల చేతిలో హత్యకు గురైన విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపాలిటీ స్టేషన్‌సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఉప్పాల అమర్నాథ్ హత్య చేసిన నిందుతులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నిరసన కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ రాష్ట్రంలో రౌడీలు వైసిపి వర్గీయుల చేతిలో హత్యకు గురైన విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులను అల్లరి మూకల ఆరాచకాలు దురగతాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డిజిపిలు బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం నాయకులు జంపాల సీతారామయ్య కొండపల్లి తెలుగుదేశం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న ఉమా

పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : పాఠశాలల్లో ఉపాధ్యాయులు, పాఠ్య పుస్తకాలు లేకుండా చదువుకునేది ఎలా అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్.ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని, అలాగే ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదని ఇలా అయితే విద్యార్థులు ఎలా చదువు కుంటారని ప్రశ్నించారు. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 23 శాతం విద్యార్థులు పాసయ్యారని, దీనికి కారణం ఉపాధ్యాయులు లేకపోవడం, పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం కారణం అన్నారు. దీనిని గుణపాఠంగా తీసుకుని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుని నియమించి, పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు, పుస్తకాలు మరియు యూనిఫామ్ పేరుతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం గానీ, విద్యాశాఖాధికారులు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం 42 ఆర్టికల్ ప్రకారం పాఠశాల పరిధిలో ఎటువంటి అమ్మకాలు చేయకూడదనే చట్టం ఉన్నా సరే, స్థానిక విద్యాసంస్థలు అన్యాయంగా వేలకు వేలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. వీటిని పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నరన్నారు. చిన్న క్లాసు తరగతి పిల్లలకు కూడా 5 వేల నుంచి 8 వేల రూపాయలు వసూలు చేయడం చూస్తే ఇది విజ్ఞానాన్ని పంచే పాఠశాలల లేక విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ధన రూపంలో పీల్చే విద్యాసంస్థల అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి యాజమాన్యాలపై వెంటనే చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్రత్యేక ఆందోళనకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్. సమరం, అధ్యక్షులు సుభేష్, జిల్లా సహాయ కార్యదర్శి చిల్లర రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు సమీర్, దత్తు,లు ఉన్నారు.

సహాయం అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

క్షతగాత్రుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రెండవ వార్డుకు చెందిన మై లా హరిబాబు గత నెల 19వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సంఘటన విషయం తెలుసుకున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం హరిబాబు కుటుంబాన్ని సందర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ ఆరువేల రూపాయలు హరిబాబుకు సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ నాయుడు మాట్లాడుతూ హరిబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కేకల రాఘవ, మోపిదేవి కోటేశ్వరరావు, నాగిడి అమలేశ్వరరావు, శివాజీ బాబు, సైకం రామాంజనేయులు, పవన్‌సాయి, తోట నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి- అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో రాష్ట్ర జిల్లా స్థాయి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను చైల్డ్ హుడ్ గ్రూప్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవనిగడ్డ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆకుల ప్రేమ సాయి అదే పాఠశాలలో విద్య అభ్యసించిన భావిశెట్టి కావ్య, మేడికొండ మౌనాలను శాలువాలు పూలదండలతో పాటు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఉత్తమ మార్కులతో మంచి ప్రతిభ కనపరిచినందుకు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు యా సం శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సభ్యులు అలపర్తి గోపాలకృష్ణ, సామర్ల మల్లికార్జున్, బం డే శ్రీను, డాక్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు

ఎజిఅండ్ఎస్‌జిఎస్ కళాశాలలో బిసిఎ హానర్స్ నూతన డిగ్రీ కోర్సు

ప్రజాశక్తి-ఉయ్యూరు : అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నూతనంగా 4 సంవత్సరాల బీసీఏ హానర్స్ డిగ్రీ కోర్సు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్ తెలిపారు. కళాశాలలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ విద్యా విధానంలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యావిధానం 2020 ప్రకారం ప్రస్తుత విద్యాసంవత్సరం (2023-2024) నుండి డిగ్రీ హానర్స్ సింగిల్ మేజర్, మైనర్ సబ్జెక్టులను ప్రవేశ పెట్టిందన్నారు. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు ఏ సబ్జెక్టులో ఆసక్తి ఉన్నదో దానితో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దటానికి ఈవిధానం తీసుకొచ్చామన్నారు. ఈ విద్యావిధానంలో డిగ్రీ 4 సంవత్సరాలుగా ప్రతిపాదించ బడినది, బహుముఖ ప్రవేశం, బహుముఖ నిష్క్రమణ వీలు కల్పింనుందని తెలిపారు. నూతన విద్యా విధానంలో డిగ్రీ హానర్స్ పూర్తిచేసిన విద్యార్థులు విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందటానికి మార్గం సుగమమైందని వివరించారు. కళాశాలలో ఈసంవత్సరం నుండి బీసీఏ హానర్స్ డిగ్రీ కోర్సు ప్రారంభిస్తున్నామని, ఈనెల 19 నుండి ప్రవేశానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థుల వివరాలతో కళాశాలకు వస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ సెల్ : 9014189396, వసంతరావు 9849244585, రామారావు 9398228524, ఫోన్ : 08676-233267లో సంప్రదించాలని కోరారు.

ఫ్లెక్సీలు తొలగించాలని టిడిపి నిరసన

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులు వైసీపీ వివాదాస్పద ఫ్లెక్సీలు వెంటనే తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తామే తొలగిస్తాం అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు. వైసీపీ వివాదాస్పద ఫ్లెక్సీలను మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులు తొలగించనందుకు నిరసనగా స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో వైసీపీ వివాదస్పద ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్లు, చిత్తజల్లు నాగ రాము (రాళ్ళ కొట్టు రాము), దింటకుర్తి సుధాకర్ లు మాట్లాడుతూ వైసీపీ నేత పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేరుతో మచిలీపట్నం నగరంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, జిల్లా కలెక్టర్ ఈ నెల 2వ తేదీన వినతి పత్రం సమర్పించడం జరిగిందని, అయినా బ్యానర్లు తొలగించలేదన్నారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు లక్ష్మీ టాకీస్ సెంటర్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ, పోలీసులు ప్రతినిత్యం వెళ్ళే రోడ్డులో వివాదాస్పదమైన వైసీపీ ఫ్లెక్సీ చాలాకాలంగా ఉంటున్న మచిలీపట్నం నగరపాలక సంస్థ వారు తొలగించకపోవడం తగదన్నారు. ఫ్లెక్సీలను వెంటనే తొలగించకపోతే నాలుగు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్ష, కార్యదర్శులు, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, పి.వి. ఫణి కుమార్, గోకుల్ శివ, టంకాల రమణ, వాకమల్లు శ్రీను, చలమల శెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గాదెవారిపల్లెలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని చల్లపల్లి సెక్టార్ లో గల నాదెళ్లవారిపాలెం, రాముడు పాలెం అంగన్వాడీ కేంద్రాలలో జన భగీరధి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. భగీరథ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటే వరకు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన పౌష్టికాహార అందిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తున్నట్లు వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు మాతంగి వరలక్ష్మి, సత్యవాణి హెల్పర్ లక్ష్మీదేవి తల్లులు పావని రమాదేవి రాజేశ్వరి పాల్గొన్నారు. చల్లపల్లి పడమర వీధిలోని 5, 9,10 అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పిల్లల అంగన్వాడికి పంపాలని తల్లులను కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే కనకాంబరం, డి విజయశ్రీ, హెల్పర్ దుర్గ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవాభవన్ భవనంలో ఆదివారం పొట్లూరి రామలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు సహకారంతో 120 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్ సభ్యులు వి సుబ్బారావు చౌదరి, పి. వెంకట్రావు, ఎ. ఫణిగోపాల్ (ట్రెజరర్) యస్ పరంధామయ్య, జంగం మోహనరావు, చాపరాల రాజా, వి బాపయ్య, వి కృష్ణప్రసాద్, దాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పిత్రు దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం :గన్నవరం నారాయణ స్కూల్లో పిత్రు దినోత్సవం (ఫాదర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు షేక్ మస్తాన్ భాషా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు తండ్రి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్తిరెడ్డి , జోనల్ కోఆర్డినేటర్ లియోని, ఎకడమిక్ డీన్ జ్యోతి, ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ ఎ. శిరీష, ప్రీ ప్రైమరీ వైస్ ప్రిన్స్ పాల్ అనూష , ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు మహిళలపై వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తుందని, ధైర్యంతో నిరసన తెలిపిన తెలుగు దేశం మహిళ నాయకురాలు ఆసిలేటి నిర్మల, సిరిపురపు తులసిరాణిలకు రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు గౌతు శిరిష ధైర్యం తెలిపారు. ఆదివారం టిడిపి తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి అరెస్టు అయిన నిర్మల తులసిరాణిలను పరామర్శించారు. తొలత స్థానిక 17వ వార్డులోని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. నిరసన తెలిపిన కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్‌పై విడుదలైన టిడిపి మహిళా నేతలకు మనోధైర్యం చెప్పి, పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హంతకులను శిక్షించాలని కొవ్వొత్తుల ప్రదర్శన

చల్లపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అక్కను వేధిస్తుంటే అడ్డుకున్నాడని బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం బాలుడు ఉప్పాల అమర్నాధ్‌ను దారుణంగా హత్యచేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి అమర్నాధ్ కు నివాళులు అర్పించారు. వైసీపీ ప్రభుత్వంలో బడుగు బలహీనవర్గాలపై దాడులు జరగటం సాధారణంగా మారిందని, హంతకుల్లో వైసీపీ నేత ఉండటం అధికారపక్షం సిగ్గుపడాల్సిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, కొడాలి మురళి, టీడీపీ అనుబంధ సంఘాల రాష్ట్ర నేతలు మోర్ల ప్రసాద్, జల్లూరి ప్రసాద్, రావి చిట్టి, చంద్ర వెంకటేశ్వరరావు, వార్డుసభ్యులు బళ్ల వాసు, షేక్ సిలార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అమర్నాథ్ అనే విద్యార్థిని అదే గ్రామానికి చెందిన అగ్రకుల దుండగులు హత్య చేయడాన్ని అవనిగడ్డ మండల బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం అంబెద్కర్ విగ్రహం వద్ద వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమర్నాథ్ తన అక్క పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిని హెచ్చరించినం దుకుగాను పాము వెంకటేశ్వర్లు రెడ్డిని ప్రశ్నించినందుకు ఆ విద్యార్థి పై పెట్రోల్ పోసి నిప్పంటించడం అతి క్రూరమైన చర్య అని, ఈ చర్యకు పాల్పడ్డ అగ్రకుల దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలు జరుగుతుందా ప్రజాస్వామ్యం ఉందా అని అనుమానం కలుగుతుందని వారు తెలిపారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించడంతోపాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కోలా బాలాజీ వర్మ, లుక్కా చిన్ని, పిచ్చుయ్య, జై భీమ్, భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల, అంబేద్కర్ సభ్యులు గో రుముచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

మోటూరు ఆశయాల సాధనకు కృషిచేద్దాం

- వర్ధంతి సభలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

మాట్లాడుతున్న సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వాతంత్ర్య సమరయోధులు, సిపిఎం పార్టీ నాయకులు మోటూరి హనుమంతరావు ఆశయాల సాధనలో ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రజాశక్తి సంపాదకులు మోటూరి హనుమంతరావు 22వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం పశ్చిమంలోని సిపిఎం పార్టీ కార్యాలయం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ పాల్గొని తొలుతగా మోటూరు హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులుగా, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. అంతేగాక ప్రజాశక్తి దినపత్రికకు సంపాదకులుగా కూడా పనిచేశారని వివరించారు. ఆయన పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ సిపిఎం సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులుగా మోటూరు హనుమంతరావు సేవలు నిరుపమా నమన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు, నగర నాయకులు గాదె ఆదిలక్ష్మి, కే. సూరిబాబు, ఈవీ నారాయణ, జి. వెంకట్రావు, ఎస్. సుబ్బారెడ్డి, వి. సాంబులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

వైద్య శిబిరానికి 1150 మంది హాజరు

ప్రజాశక్తి -తిరువూరు : గత 10 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక(జెవివి) తిరువూరు ఆధ్వర్యంలో నాగా ర్జున పాఠశాలలో నిర్వహిస్తున్న బిపి, షుగర్, ఫిట్స్ వైద్యశిబిరానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 1150 మంది రోగులు హాజరయ్యారు. ఈసం దర్భంగా వైద్యులు మాట్లాడుతూ బిపి, షుగర్ రోగులు ఉప్పు, పంచదార వాడ కాన్ని తగ్గించాలని, తృణధాన్యాల వాడకాన్ని పెంచాలని, క్రమం తప్పకుం డా వ్యాయామం చేయాలని సూచిం చారు. వైద్యశిబిరానికి వచ్చిన రోగుల కు గుళ్లపల్లి ఫౌండేషన్, గుళ్లపల్లి సుశీ ల జ్ఞాపకార్థంగా మజ్జిగ పంపిణీ చేశా రు. దీనిని సిపిఎం సీనియర్ కార్యకర్త మాచిబోయిన లక్ష్మీనారాయణ ప్రారం భించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు రవీంద్ర, సత్యతేజ, లక్ష్మణరావు, కపా రాణి, నేతాజీ, వాహిని ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యా ర్థులు, జనవిజ్ఞాన వేదిక వాలంటీర్లు పాల్గొన్నారు.

పాదయాత్ర జయప్రదం కోరుతూ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక కట్టలేరు నిర్మాణానికి డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, దానిని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. పాదయాత్ర విజయవంతం కోరుతూ మండల కేంద్రమైన గంపలగూడెం, తోటమూల తదితర గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8 గంటలకు రాష్ట్ర నాయకులు పి మధు పాదయాత్రను ప్రారంభిస్తారని, అక్కడనుండి అనుములంక, కనుమూరు, వినగడప, కొత్తపల్లి, గంపలగూడెం, తోటమూల గ్రామాలు పర్యటిస్తారన్నారు. అనంతరం సదరు వివరాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేస్తా రన్నారు.. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు

జెఈఈ ఫలితాల్లో 'చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ : ప్రజాశక్తి -నందిగామ 2023 జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఫలితాలు నందిగామ చైతన్య కాలేజీ విద్యార్థిని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనిపించారని కళాశాల ప్రిన్సిపాల్ అమర్ నేని కార్తిక్ డైరెక్టర్ అమరనేని రమేష్ బాబు అవర్నేని శాంతి ప్రత్యూషాలు ఆదివారం తెలిపారు. ఈ సహస్ర కు 123వ ర్యాంకు, ఎస్ బాలాజీకి 378 ర్యాంకు వచ్చిందని చెప్పారు. వై ఉదయశ్రీ 1414 ర్యాంకు, ఎన్ నవీన్ 17 12 ర్యాంకు, పి సంపత్ 17 14 ర్యాంకు, జి వేరదీప్ 26 19 ర్యాంకు, కే పార్థు 28 17 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించి సత్కరించారు. ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగాల రాము కుమారుడు రాగాల నిఖిల్‌కు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో జాతీయ స్థాయిలో ఎస్‌టి కేటగిరిలో 317వ ర్యాంక్ వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన నిఖిల్ కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు తెలిపారు.

చెరువులో అక్రమంగా మట్టి తరలింపు

రాత్రి సమయంలో మట్టి తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తిరువూరు : మండలంలోని చౌటపల్లి చెరువులో ఆదివారం రాత్రి వేళలో అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. ఏవిధమైన ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా రాత్రి వేళలో అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు మట్టి వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తు న్నారు. జేసిబి సహాయంతో సుమారు 30 ట్రాక్టర్లు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ట్రాక్టర్ల శబ్దాలకు ఇళ్లలో ఉండలేక పోతున్నా మని గ్రామస్తులు ఆందోళన చెందుతు న్నారు. పగలంతా ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు రాత్రి వేళలో అరుబయ ప్రశాంతంగా నిద్రపో దామనుకుంటే వచ్చిపోయే ట్రాక్టర్ల శబ్దానికి నిద్రపట్టక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశా రు. అధికారుల నుండి అనుమతి తీసుకుని పగలు సమయంలో తోలుకో వాలి కానీ ఇలా రాత్రి వేళలో తోలితే ఎలా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ మట్టి తోలకాలను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ భారాలకు నిరసనగా సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలను తక్షణం రద్దు చేసుకోవాలని, లేకపోతే మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని సిపిఎం నాయకులు ఆర్ కోటేశ్వరరావు అన్నారు. దుర్గాపురం 27వ డివిజన్లో రజక వీధిలో విద్యుత్ ఛార్జీల భారంపై ఆదివారం ధర్నా జరిగింది. విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించు కోవాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ... సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై రూ. వేలకోట్లు భారాలను మోపడం దారుణమన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు భారాలపై భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో మోడీ ఏది చెబితే రాష్ట్రంలో జగన్ వాటిని అమలు చేస్తూ విద్యుత్ భారాలను మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం శివ, ఎం పరశు రామయ్య ఎం సాంబశివరావు ఎం గీతా ఎం వెంకటేశ్వరరావు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా సోమేశ్వర పుష్కరిణి పనులు : ఇఒ

ప్రజాశక్తి -నందిగామ : సోమేశ్వర పుష్కరిణి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నందిగామ శివాలయం కార్యనిర్వాహణాధికారి పాముర్తి సీతా రామయ్య పేర్కొన్నారు. నందిగామలో జరుగుతున్న సోమేశ్వర పుష్కరిణి పనులు ఆదివారం కార్యనిర్వహణాధికారి సీతారామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరిణిలో ఉన్న మండపంలోకి చేరుకుని రాతి మండప కట్టడాన్ని , దానిపై చెక్కిన శిలా శాసనాలు శిల్పాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కోనేరు ఆక్రమణ దారులు ఈ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని, ఈ ప్రాంతంలో నివసించేవారు డ్రైనేజీ నీరంతా మున్సిపల్ కాలువలోకి విడుదల చేయాలని కోనేరులో ఎలాంటి వ్యర్థపదార్థాలు మురికినీరు విడుదల చేయవద్దని ఈవో తెలిపారు.

వైసిపి యూత్ ప్రెసిడెంట్‌గా సాయి నియామకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండల యూత్ ప్రెసిడెంట్ గా తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బజారు సాయిని శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నియమించారు. అదేవిధంగా తక్కెళ్ళపాడు గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఆదిమళ్ల ముత్యాలుని, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఆదిమళ్ల ఏసోబుని నియమించిన సందర్భంగా ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలో ఉదయభాను స్వగృహంలో సామినేని ఉదయభాను, సతీమణి శ్రీమతి సామినేని విమలభానుని మర్యాదపూర్వక కలవడం జరిగింది. అనంతరం నియమితులైన వారికి విమలభాను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, ముక్త్యాల మాజీ ఎంపీటీసీ షాబుద్దీన్, వేదాద్రి గ్రామ నాయకులు స్వామి యాదవ్ పాల్గొన్నారు.

కీట్స్ ద్వారా స్కిల్‌డెవలప్‌మెంట్ కోర్సులు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం అంబారు పేట గ్రామంలో కాకినాడ ఇంజనీరింగ్ ఓల్డ్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ (కీట్స్) దాతల విరాళంతో పేదవారికి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, ఉమెన్ ఎంపవర్మెంట్ శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నట్లు కీట్స్ మేనేజింగ్ ట్రస్టు సభ్యులు వైయస్ సుబ్రమణ్యం తెలిపారు. నందిగామ మండలం అంబారు పేట గ్రామంలో కీట్స్ సంస్థ ఆధ్వర్యంలో మూడు కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న స్కిల్ డెవలప్మెంట్, ఉమెన్ ఎంపవర్మెంట్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబారు పేట గ్రామానికి చెందిన గరికపాటి సుబ్రహ్మణ్యం విరాళంగా ఇచ్చిన 40 సెంట్లు స్థలములో, దాతల సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈ భవనాలను త్వరలో ప్రారంభించ బోతున్నట్లు చెప్పారు. నందిగామ కేంద్రంగా పేద విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల నందు శిక్షణ ఇచ్చి వారికి జీవన ఉపాధి కల్పించబోతున్నట్లు చెప్పారు. మహిళలకు ఉమెన్ ఎంపవర్మెంట్ ద్వారా సెక్షన్ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కీట్స్ సంస్థరా హైదరాబాద్ అమెరికా పలు దేశాల్లో కూడా పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో స్థలదాత గరికపాటి సుబ్రహ్మణ్యం సంస్థ సభ్యులు ఎంవి రమణ రావు అంబారు పేట గ్రామ సత్యమ్మ తల్లి గుడి మాజీ చైర్మన్ గరికపాటి నానయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

గోపికృష్ణ కుటుంబసభ్యులకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని 11 వ వార్డులో లచ్చపాలెం గ్రామ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన బింగి గోపికృష్ణ భౌతిక కాయాన్ని నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు ఆదివారం సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లింగాలపాడు సర్పంచి బొల్లినేని పద్మజ పాల్గొన్నారు.

ఫాదర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా దొనబండ సమీపంలో సత్యనారాయణపురం గ్రామం అమ్మానాన్న వద్ధాశ్రమం నందు ఆదివారం సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మానాన్న వద్ధాశ్రమంలో ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి సామినేని విమలభాను వద్ధులకు నూతన వస్త్రాలను అందించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లా డుతూ ప్రపంచాన్ని మనకు పరిచయం చేసేది కేవలం నాన్న మాత్రమేనని అన్నారు. ప్రజాశక్తి -నందిగామ : టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో కంచల గ్రామంలో తన తల్లిదండ్రులను సన్మానించి సత్కరించారు.

నాణ్యమైన వైద్య సేవలందించటమే లక్ష్యం

కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరుగ బాలాజీ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకానికి నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరుగ బాలాజీ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సంరక్షణ లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు రెండు సార్లు గ్రామాలను సందర్శిస్తున్నారన్నారు. 104 మొబైల్ మెడికల్ యూనిట్(ఎంఎంయూ)తో

పాటు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ సేవలు అందిస్తున్నామన్నారు. మంచానికి పరిమితమైన వద్ధులు, వికలాంగులు, ఆరోగ్యశ్రీ రోగులను మధ్యాహ్నం నుంచి పరామర్శిస్తూ ఇంటి వద్దే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై వాకబు చేస్తున్నామన్నారు. ఇప్పటికే తమ పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ వందలాది మందికి వైద్య సేవలు అందించామన్నారు.

ప్రాథమికంగా ప్రజలకు వైద్య సేవల్ని మరింత బలోపేతం చేయాలనేది లక్ష్యమని వివరించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయటం ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించటానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యాధికారి, మిగిలిన బృందం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను నెలలో రెండుసార్లు సందర్శిస్తున్నారని చెప్పారు. అక్కడ ట్రీట్మెంట్‌తో పాటూ ఆరోగ్య శ్రీ సేవలపైనా సమన్వయం చేస్తారన్నారు. ప్రాథమిక వైద్య సేవల్లో భాగంగా ప్రతి 2వేల మందికి ఒక విలేజ్ హెల్త్ క్లినిక్‌ను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో అన్ని రకాల వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామస్థాయిలో నయం కాని ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారన్నారు. చిన్న పిల్లలు, గర్భిణిలకు కూడా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ విలేజ్ క్లినిక్‌లకు టెలీ మెడిసిన్, టెలీ హబ్‌ల ద్వారా మెడికల్ ఆఫీసర్‌తో పాటూ ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఆశా వర్కర్లు వైద్యం అవసరమైన వారిని గుర్తిస్తారన్నారు. తమ పిహెచ్‌సి పరిధిలోని ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా కృషిచేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సంరక్షణ లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

ఎంపిడిఒ విజయకుమార్‌కు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం

ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి పొంది నూజివీడు వెళ్లిన వాకర్స్ అసోసియేషన్ పూర్వపు అధ్యక్షుడు వి.ఏ.విజయకుమార్‌ను గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాలకృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. వికెఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ టైపిస్టు స్థాయి నుంచి

ఎంపిడిఒ విజయకుమార్‌ను సత్కరిస్తున్న ప్రతినిధులు

ఎంపిడిఒ స్థాయికి ఎదగడం విజయకుమార్ కృషినీ, పట్టుదలను తెలుపుతోందన్నారు. పూర్వ జిల్లా అకౌంట్స్ అధికారి కె.ఎన్ బాబూరావు మాట్లాడుతూ చిరుద్యోగం నుంచి అనేక మైలు రాళ్ళు దాటి విజయకుమార్ ఈ స్థితికి వచ్చారన్నారు. వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు వీసం నరసింహారావు మాట్లాడుతూ విజయకుమార్ బాధితులకు సత్వర సేవలు అందిస్తారన్నారు. అనంతరం విజయకుమార్‌ను వాకర్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్టు మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, అసోసియేషన్ కోశాధికారి గంప సాంబశివరావు, ట్రాక్ ఇన్‌ఛార్జి షేక్ మున్వర్ అహమ్మద్, టంకాల జగన్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత : తోట బాలాజీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సాధన పునాదిరాయి అని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ అన్నారు. 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ యోగసభ

ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఆదివారం ఉదయం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట బాలాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా, నడక వంటి ప్రాథమిక సూత్రాల్ని పాటించాలన్నారు. అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు బొర్రా విఠల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు మద్దాల చింతయ్య, పల్లపోతు కృష్ణ, రామిశెట్టి దుర్గాప్రసాద్, ముదిగొండ శాస్త్రి, పలువురు యోగ సాధకులు పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయం నుండి పరాసుపేట, లక్ష్మీ టాకీస్ సెంటర్, బస్టాండ్ మీదుగా ఫోన్ సెంటర్ వరకు యోగాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు.

డిజె సెట్ వితరణ

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని మహేశ్వపురం గ్రామంలో సి బి సి ఎం సి దేవాలయానికి ఆ గ్రామ ప్రముఖులు తిప్పర్నపల్లి సుధీర్, శ్రీధర్ లు మైక్ సెట్‌ను గతంలో తమ సొంత నిధులతో వితరణగా ఇచ్చారు. డీజే సెట్ ను ఆదివారం వితరణగా అందించినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూ30 వేలు ఉంటుందని ఆ సంఘ కాపరి రెవరెండ్ తిరివీధి కరుణశ్రీ పీటర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న ఎ.సుందరయ్య

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లాశాఖ డిమాండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, జిపిఎస్‌ను అంగీకరించబోమని యుటిఎఫ్ యన్‌టి ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సుందరయ్య స్పష్టంచేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సుందరయ్య మాట్లాడుతూ ఎలాంటి కంట్రిబ్యూషన్ చెల్లించకుండా 2004 ముందు ఉద్యోగులకు అమలు అవుతున్న పాత పెన్షన్ పథకం మాత్రమే పునరుద్ధరణ చేయాలి తప్పా ఇతరమైన ఎలాంటి జిపిఎస్ పథకాలను అంగీకరించబోమని సుందరయ్య డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలుకు కట్టుబడి ఉంటామన్నారు. ఆనాడు 2019లో పాదయాత్రలో జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో సాంకేతిక సమస్యల కారణంగా ఒక ప్లేస్‌లో ఇద్దరును కేటాయించడంతో అన్యాయం జరిగిన టీచర్స్ కు అదే మండలంలో వున్న ఖాళీలను మాత్రమే చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఎంఇఒ పోస్టులలో ఇప్పటి వరకు పనిచేస్తున్న జిల్లా పరిషత్‌కి చెందిన వారిని ఎంఇఒ పోస్ట్ లో కొనసాగిస్తూ ఎంఇఒ 2 పోస్ట్‌లను జిల్లా పరిషత్ వారికి కేటాయించాలని డిమాండ్‌చేశారు.. జిల్లా సహా అధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులు నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. జిల్లా కార్యవర్గంలో ఇటీవల మృతి చెందిన . కృష్ణ సుందరరావుకి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ యన్ టి ఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, సహా అధ్యక్షులు ఎం.కృష్ణయ్య, డి.అపర్ణ, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శులు కె.గంగరాజు, డి.హరిప్రసాద్, బి.రెడ్‌స్టార్, బిసిహెచ్ సూర్యనారాయణ, ఎం.రత్న కమల బాబు, పి.భవాని, ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ హార్మోనిస్టు రమేష్‌కు ఘనసన్మానం

మచిలీపట్నం అర్బన్ : స్థానిక దుర్గా మల్లేశ్వరి కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం ఈడేపల్లి ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రముఖ హార్మోనిస్టు, ఆర్టీసీ ఉద్యోగి దశిక రమేష్‌ను ఘనంగా సన్మానించారు. జర్మనీ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఈనెల 6న ఊటీలో రమేష్‌కు డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా కళాపీఠం తరపున హార్మోనీస్టు రమేష్‌ను సత్కరించి, పలువురు సీనియర్ కళాకారులకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆలిండియా రేడియో గ్రేడ్ వన్ ఆర్టిస్ట్ సప్ప భారతి హరికథ, కాళీపట్నం ఉమా భక్తి గీతాలు అందరినీ అలరించాయి. సంగీత కచేరి కంచ కోడూరు శ్రీనివాసరావు కీబోర్డు, డోలక్ పెదబాబు, శంకర్ తబలా సహాయ సహకారాలు అందించారు. కళాపీఠం అధ్యక్షులు, రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ చలముశెట్టి గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజులు, సాహితి మిత్రుల సంస్థ అధ్యక్షులు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, తెలుగు భాషా సమైక్య అధ్యక్షులు పైడిపాటి రామ్దేవ్, పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ కేఎస్‌అర్ మూర్తి, విశ్రాంత దేవాదాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జక్కా ధర్మారాయుడు, భావతరంగిణి ఎడిటర్ భవిష్య, కళాకారులు పాల్గొన్నారు.

కాళీ నోరు అదపులో పెట్టుకోకపోతే బుద్ధిచెబుతాం : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ

వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ నోరు అదుపులో పెట్టుకోకపోతే గుడివాడ నెహ్రూచౌక్‌లో తగిన విధంగా బుద్ధిచెబుతామని టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, విభిన్న ప్రతిభవంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు, సీనియర్ నాయకుడు పంద్రాజు సాంబశివరావు, నెరుసు కాశీ, మెరుగుమాల బ్రహ్మయ్య, విజయ్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ అనుచిత వాఖ్యలకు టిడిపి నాయకులు ఘాటుగా స్పందించారు. బ్రోకరు పనులు చేసుకుంటూ పేకాట, గంజాయి, కబ్జాలు చేసుకునే నీవు దళితులను అడ్డుపెట్టుకుని కోట్లకు పడగలెత్తావన్నారు. కొడాలి నాని మెప్పు కోసం రావిని విమర్శిస్తే నీకు పాత గతే పడుతుందన్నారు. నీ సంగతి గుడివాడలో ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు. నీ బడాయి ఇంక కొంత కాలం మాత్రమేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. 2024లో రావి వెంకటేశ్వరరావు చేతిలో కొడాలి ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో వసంతవాడ దుర్గారావు, మద్దాల ఇసాక్, కంచర్ల సుధాకార్, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బిసిలపై దాడులను ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: బీసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టిడిపి నాయకులు ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి బీసీల మరియు దళితులపై వైసిపి నాయకుల, కార్యకర్తల దాడులు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి రాధాకృష్ణ, ఎర్ర రామారావు, యేదుపాటి రామయ్య, మాధవ పాల్గొన్నారు.

కబేళాకు దూడల తరలింపు

ప్రజాశక్తి-భవానీపుం: ఆదివారం కావటంతో చిన్న ఆవులను, గేదెలను కబేళాకు వధించడానికి తరలించారన్న సమాచారం అందుకున్న గో సంరక్షణ సమితి, గో పరివార్ జెఎసి సభ్యులు అడ్డుకున్నారు. గో దూడలను తీసుకువచ్చి వధించటం సరికాదని ఆందోళనకు దిగారు. గోసంరక్షణ కమిటీ సభ్యుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం సిఐ సలాం, కొత్తపేట సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్.రవీంద్రబాబు కబేళా వద్దకు చేరుకొని చిన్న గోవులను పరిశీలించారు. కబేళా పశువైద్యాధికారిని పిలిపించి గోవులకు పరీక్షలు చేయించారు. అనంతరం పోలీసులు గోవులను గోశాలకు తరలించాలని కొనుగోలుదారులకు సూచించారు. అనంతరం వెస్ట్ ఏసిపి హనుమంతరావు గోవులను కొనుగోలు చేసిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కళా ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన శ్రీ సోలో నృత్య కళా నికేతన్ నిర్వాహకులు జి. కొమ్మల శంకర్ నేతృత్వంలో కళా ప్రదర్శనలు జరిగాయి. విజయ వందనం, అయిగిరి నందినీ, అష్టలక్ష్మి, దుర్గస్తూ, మూషిక వాహణ, వీణ పుస్తక ధారిణి వంటి భక్తి గీతాలకు హనీల, రోహిత్, క్యేతి, శ్రీనిధి, శ్రీహిత, నిహారిక, తన్మయిశ్రీ, దివిజ, సరయు, ఉషశ్రీ, మౌనిక, వెన్నెల, గీతిక, జ్యోపిక, లస్య భక్తిగీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించారు. లోక కళ్యాణార్థం ప్రకతిలోని తీవ్ర ఎండ వేడిమి తగ్గి, ప్రకతి చల్లబడాలని సంకల్పిస్తూ దుర్గగుడిలో ఆదివారం విరాట్ పర్వము పారాయణం, వరుణ జపములు, రుద్ర పారాయణములు నిర్వహించారు. దుర్గగుడికి చెందిన బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి వద్ద దేవతామూర్తులకు ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి, ఊరేగింపుగా కనకదుర్గా నగర్, పాత మెట్ల ద్వారా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూలు, పండ్లు, చీర సమర్పించారు.

జెఇఇ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో విజయవాడ శ్రీ చైతన్య డే స్కాలర్స్ గాయత్రి, శ్రీ భాస్కర్ భవన్ విద్యార్థులు రికార్డు స్థాయి ఫలితాలను సాధించారని శ్రీ చైతన్య డే స్కాలర్స్ ఏజిఎం మద్దినేని మురళీకృష్ణ అన్నారు. ఎం.జి.రోడ్డులోని శ్రీ చైతన్య కళాశాల క్యాంపస్‌లో ఆదివారం విద్యార్థులకు అభినందన సభ, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి రమేష్ సూర్య తేజకి 2వ ర్యాంక్, శ్రీ చైతన్య గాయత్రి భాస్కర్ భవన్ విద్యార్థులు దాసరి సాకేత్ నాయుడు 12వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. దుగ్గినేని వెంకట యుగేష్ 18వ ర్యాంకు, వెలగల దీరజ్ సాత్విక్ రెడ్డి 38వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. దుంపల ఫణీంద్ర నాథ రెడ్డి 65వ ర్యాంక్, నిమ్మకాయల ధర్మతేజరెడ్డికి 81వ ర్యాంకు, నంద్యాల ప్రిన్స్ బ్రహ్మం రెడ్డికి 97వ ర్యాంకు, సాధించినట్లు తెలిపారు. వెయ్యి లోపు 68 మంది శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.

ముగిసిన చెస్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ మూడో అంతస్తులోని నలంద డిగ్రీ కాలేజ్‌లో గత నాలుగు రోజుల నుంచి రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల ఫిడే రేటింగ్ చదరంగ పోటీలు ఘనంగా ముగిశాయి. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్టీవో డిప్యూటీ కమిషనర్ ఎం.పురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం చిన్నతనం నుండే నేర్చుకోవాలని అన్నారు. చదరంగం పిల్లలకు జ్ఞానమును, జ్ఞాపక శక్తి, తెలివితేటలు, ఓర్పు తోపాటు మానసిక ఉల్లాసం ఇస్తుందని దీని ద్వారా పిల్లలు ఎన్ని సమస్యలు అయినా ఎదుర్కొని ప్రపంచ విజేతలుగా అవుతారని తల్లితండ్రులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కాలేజ్ రీజినల్ కోఆర్డినేటర్ కె మాధవరావు పాల్గొని ఇటువంటి చదరంగ పోటీలు కళాశాలలో జరగటం మాకు ఎంతో ఆనందంగా ఉందని మరిన్ని చదరంగం పోటీలకు మా నలంద విద్యా సంస్థలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద కాలేజ్ వ్యాయామ ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, టోర్నమెంట్ డైరెక్టర్ కె రాజన్ డేవిడ్, టోర్నమెంట్ మేనేజర్ ఏ.సురేష్ పాల్గొని క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకంతో పాటు సర్టిఫికెట్స్, మెడల్స్‌తో అభినందనలు తెలిపారు.

బిజెపి పాలనలో దేశం తిరోగమనం

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తన తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కెఎస్ఎ బోస్ అన్నారు. స్థానిక రాణాగారితో గుంటూరు బాపనయ్య భవన్‌లో ఆదివారం మహాకవి శ్రీశ్రీ బహిరంగ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన-విధ్వంసం-విద్రోహం' అనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి స్టడీసర్కిల్ కన్వీనర్ డి వరప్రసాద్ అధ్యక్షత వహించగా బోస్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాల్లో ఏఒక్కటీ అమలు చేయపోగా, తిరోగమన వైపు దేశ ఆర్థిక పరిస్థితి నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ కో కన్వీనర్ వి గురుమూర్తి, నాయకులు బి చిన్నారావు, ఎం సత్యవతి, మురారి తదితరులు పాల్గొన్నారు.

'గీతం'లో డిగ్రీ కోర్సులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరం నుండి నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు ప్రారంభిస్తుందని విశ్వవిద్యాలయం ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని హోటల్ డివి మానర్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం, హైదరాబాద్, తెలంగాణలలో ప్రాంగణాలు కలిగిన గీతం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారా మెడికల్, ఫార్మశీ, ఫిజియోథెరపీ, వంటి కోర్సులను అందిస్తుందన్నారు. బిఎస్సీ, బిఎ, బికాం వంటి డిగ్రీ కోర్సులను కూడా అందిస్తుందన్నారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులు స్వేచ్ఛగా కోర్సులను ఎంపికచేసుకునే వీలు కలుగుతుందన్నారు.

23 నుంచి పోలేరమ్మ తిరునాళ్లు

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక ఊర్మిళా సుబ్బారావు నగర్ గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లు ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పోలేరమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సూరసాని రామిరెడ్డి చెప్పారు. ఆదివారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారి ఊరేగింపుని వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ కార్యదర్శి గుత్తావలి విజయ్‌బాబు, కోశాధికారి దొడ్డా వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు సూరేపల్లి రాధాకష్ణ, దేవస్థానం అర్చకులు గంటి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలేరమ్మ తిరునాళ్ల ఉత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

CHANGE OF NAME

I, SHAIK MOHAMMAD IMTIYAZ (Old Name) S/o. (Late) Shaik Mohammed Iqbal, Resident of D.No.8-12-9, Bade Saheb Street, Gandhi Bomma, Wynchipeta, Vijayawada, NTR District. My Name has been changed to **SHAIK MOHAMMED IMTIYAZ** Here after my name is known as **SHAIK MOHAMMED IMTIYAZ.**

CHANGE OF NAME

I, SHAIK MOHAMMAD SHAKEELA BEGUM (Old Name) W/o. (Late) Shaik Mohammed Iqbal, Resident of D.No.8-12-9, Bade Saheb Street, Gandhi Bomma, Wynchipeta, Vijayawada, NTR District. My Name has been changed to **SHAIK SHAKEELA BEGUM** Here after my name is known as **SHAIK SHAKEELA BEGUM.**

మొదటిపేజీ తరువాయి

కార్పొరేట్ల కోసమే ప్రజలపై భారాలు

రాణిగారితోటలో...

మోపుతున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్నాయన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోల్లో వేల కోట్ల అవినీతి జరుగుతోందన్నారు. వేసవిని అడ్డంపెట్టుకుని ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పోటు పొడిచిందన్నారు. ప్రమాదకరమైన విద్యుత్ సంస్కరణలపై రాజీలేని పోరు సాగించాలన్నారు. ఛార్జీల భారంపైన, ప్రమాదకర విధానాలపైన సాగే ఉద్యమంలో పౌర సమాజం చురుకైన పాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.శ్రీదేవి, బి.రమణరావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్‌కె పీరుసాహెబ్, నాగేశ్వరరావు, వై.సుబ్బారావు, రామాంజనేయులు, బొంగు రాంబాబు, అమ్ములు, వెంకట్ రెడ్డి, సాంబిరెడ్డి, నాగరాజు, శివ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలి : కాశీనాథ్

ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను తక్షణమే ఉపసంహరించుకోకుంటే మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాల్సి ఉంటుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో రాణాగారితోటలో ఆదివారం పాదయాత్ర ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాధ్ మాట్లాడుతూ ట్రూ ఆప్ ఛార్జీలు ఉపసంహరించాలని, స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని, ఇతర భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్‌మీటర్లు పెట్టేందుకు అధికారులు వస్తే వ్యతిరేకించాలని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలతో విద్యుత్ భారాలను విపరీతంగా మోపడానికి సిద్ధమైందన్నారు. ఛార్జీలు ఏ విధంగా తగ్గించవచ్చో అనేక ఇఆర్‌సి మీటింగ్‌ల్లో సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు పలు సూచనలు చేసినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టి భారాలు మోపడం దారుణమన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 18 నుంచి 25వ వరకు ఎనిమిది రోజులు పాదయాత్రలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కమిటీ సభ్యులు టి.చంద్రశేఖర్, డి.వరప్రసాద్, వి.గురుమూర్తి, వై.కష్ణ, నాయుడు, కోటేశ్వరరావు, రమాదేవి, ఈశ్వరరావు, మోహనరావు, గురవయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉప్పాల కుటుంబానికి అండగా ఉంటా

వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు. టిడిపి పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ నివాళులర్పించారు. గతంలో కాగిత వెంకట్రావుకు ముఖ్య అనుచరుడిగా నియోజకవర్గంలో ఉన్నారని గుర్తుచేశారు. టిడిపి, జనసేన, వైసిపి నాయకులు నివాళులర్పించారు.

ఆగస్టులో టిడ్కో గృహాల పంపిణీ

కూడా త్వరలోనే చెల్లింపులు జరుగుతాయి.

ప్రశ్న: టిడ్కో గృహాలు మంజూరు కాని వారికి ప్రత్యమ్నాయంగా స్థలాల కేటాయింపు జరిగిందా?

జవాబు: ప్రత్యమ్నాయంగా జగనన్న కాలనీలో ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయింపు జరిగింది. ప్రశ్న: "వైఎస్ఆర్ బీమా" స్కీమ్ కింద ఎంత మందిని నమోదు చేశారు?

జవాబు: ఈ స్కీమ్ కింద విజయవాడ అర్బన్ పరిధిలో ఒక లక్షా 73,646 మందిని నమోదు చేయగా, మరో 8,043 మంది కొత్త వారిని ఈ స్కీమ్ కింద నమోదు జరిగింది. రెండు లక్షల 15 వేల మంది రైస్‌కార్డుదారులున్నారు. స్కీమ్‌కు చివరి గడువు అయిన ఈ నెల 17 నాటికి ఎన్‌రోల్ కాకపోయినా రైస్ కార్డుదారులందరూ ఈ స్కీమ్‌కు అర్హులే.

ప్రశ్న: ఇటీవల జరిగిన ఇళ్ల స్థలాల పంపిణీలో నగర ప్రజలకు ఎంత మందికి వచ్చాయి?

జవాబు: నగరంలోని మూడు సర్కిల్స్ పరిధిలోని అర్హులయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యాయి. సుమారు 90 వేల మందికి పైగా లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు రాగా, వాటిల్లో మొదటి దశలో 36 వేల ఇళ్ల స్థలాల్లో, సెకండ్ ఫేజ్‌లో మరో 20,500 మందికి సంబంధించిన స్థలాల్లో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు ప్రభుత్వం పూనుకుంది.

మున్సిపల్ చైర్మన్ రాజీనామా

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి-పెడన

పెడన పురపాలక సంఘ చైర్పర్సన్ బళ్ళ జ్ఞాన లింగ జ్యోత్స్నా రాణి వ్యక్తిగత కారణాలతో తన చైర్ పర్సన్

పదవికి రాజీనామా చేశారని మున్సిపల్ కమిషనర్ బి.మహేంద్ర తెలిపారు. ఈ మేరకు చైర్పర్సన్ జోత్స్నా లిఖితపూర్వకంగా తమ రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1965 సెక్షన్ 55 ప్రకారం చైర్మన్ రాజీనామా కౌన్సిల్ ఆమోదం పొందాల్సి ఉందనీ, సోమవారం 11 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశామని ఒక ప్రకటనలో తెలిపారు.

తల్లిదండ్రులను బాధ్యతగా చూడాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

కుటుంబానికి పెద్ద దిక్కు తండ్రి అని మేజర్ ఉంద్రా రాజా విజయ్ కుమార్ అన్నారు.ఆదివారం మండల

కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైనా దేవాలయంలో ఫాదర్స్ డే ఘనంగా నిర్వహించారు. తండ్రులను సన్మానించి స్వీట్లు పంచారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రేమ, అనురాగం, ఆప్యాయతతో తల్లిదండ్రులు పిల్లలను ఎంతో బాధ్యతగా పెంచుతారన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ రూత్ కుమార్ కుమారి, సంఘ పెద్దలు దగాని జోసెఫ్, నత్తా భూషణ్ కుమార్, గృహ సమితి సభ్యులు గుమ్మడి ఏసు, మరియమ్మ, దగాని గ్రేస్, పీకాపద్మ, బండి ఉదయ కుమారి, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధి దేవరకోటలోని కొత్త కాలనీలో నివాసముంటున్న కొడాలి వెంకటేశ్వరరావుకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం దగ్ధమైంది. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి బాధితులు కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలారు. వ్యవసాయ కూలీలు జీవనం సాగించే వెంకటేశ్వరరావు దంపతులు పని నిమిత్తం బయటికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. చుట్టు పక్కల వారు గమనించి మంటలను అదుపు చేయగా. ప్రమాదంలో రూ.80 వేల వరకు నష్టం జరిగినట్లు అంచనా. సర్పంచ్ మద్దాల వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు వేమూరి రాజేంద్ర, గ్రామస్తులు బాధితులను పరామర్శించారు. వీఆర్వో నాగేశ్వరరావు వివరాలు నమోదు చేసుకున్నారు.

గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

మండల కేంద్రమైన ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 40 వసంతాల తర్వాత కలసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగింది. తొలుత పాఠశాలలో సరస్వతీ పూజతో ప్రారంభమైంది. వారికి విద్య నేర్పిన గురువులకు సాదరంగా స్వాగతం పలికారు. ప్రతిఒక్కరూ కరచాలనం చేసుకున్నారు. తమ యోగ క్షేమాలు తెలుసుకుంటూ, కుశల ప్రశ్నలు వేసుకుంటూ, ఆలింగనాలతో, సంతోషకర వాతావరణంలో ఆ పాఠశాల ప్రాంగణమంతా సరదాలు, సంతోషాల హరివిల్లులా మారిపోయింది. అనంతరం ప్రారంభమైన సభలో వారికి చదువు చెప్పి మరణించిన గురువులు, వారి తోటి విద్యార్థులు వేమిరెడ్డి సత్యన్నారాయణ, శోభన్ బాబు, రాజేంద్రప్రసాద్, శ్రీస్తురాజు, కుక్కమళ్ళ ఏసుదాసులకు పూర్వ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. తెలుగు పండితులు సూర్యదేవర రఘుపతిరావు, హిందీ పండితులు ముళ్లపూడి దత్తాత్రేయ వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. వారి నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుగా, రాజకీయ నాయకులుగా, కాంట్రాక్టర్లుగా, ఉ పాధ్యాయులుగా, ఇంట్లో వెలుగులు నింపే గృహిణిగా వివిధ వృత్తుల్లో దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి మధు ర స్మృతులను నెమరవేసుకుంటూ సందడి వాతావరణంలో గడిపారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

చల్లపల్లి : మండల పరిధిలోని చల్లపల్లి సెక్టార్‌లోని నాదెళ్లవారిపాలెం, రాముడు పాలెం అంగన్వాడీ కేంద్రాల్లో జన భగీరథ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటే వరకు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తున్నట్లు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు మాతంగి వరలక్ష్మి, సత్యవాణి, హెల్పర్ లక్ష్మీదేవి, తల్లులు పావని, రమాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు. చల్లపల్లి పడమర వీధిలోని 5, 9,10 అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.కనకాంబరం, డి.విజయశ్రీ, హెల్పర్ దుర్గ పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుడివాడ : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు రైలే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి గుడివాడ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ ట్రైన్ ఢీకొని మృతిచెందాడన్నారు. ఆచూకీ తెలిసినవారు గుడివాడ రైల్వేస్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.

10 వేల మందికి అల్పాహారం వితరణ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయంత్రపు నడకదారులకు, సెలవుల్లో ఆడుకునే బడి పిల్లలకు సుమారు 10 వేల మందికి అల్పాహార వితరణ చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి తెలిపారు. ఈ వితరణ కార్యక్రమం 42 రోజులపాటు నిర్విరామంగా చేపట్టినట్లు చెప్పారు. వాకర్స్ పుట్టినరోజులు, వివాహ వార్షిక కోత్సవాలు, షష్ఠి పూర్తి దినోత్సవాలను పురస్కరించుకొని వారే ఈ వితరణను తమపై విశ్వాసంతో అసోసియేషన్ ద్వారా చేయించారని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సాయంత్రపు వేళల్లో.. ఫ్రైడ్ రైస్, పులిహోర, ఫ్రూట్ సలాడ్, రాగి జావ, మజ్జిగ ప్రతిరోజూ 250 మంది నుంచి 300 మంది వరకు అందించామని చెప్పారు. ఈ విధంగా 42 రోజుల నుంచి కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాలకు అన్నీ విధాలా తోడ్పాటు నిచ్చి విజయవంతం చేసిన వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, కోశాధికారి గంప సాంబశివరావు, ట్రాక్ ఇంచార్జీ షేక్ మున్వర్ అహమ్మద్, ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, సూరగాని, వెంకటేశ్వరరావు, టంకాల జగన్, ఇ.వి. శ్రీనివాస్, కొండలరావు పాల్గొన్నారని బాలకృష్ణమూర్తి తెలిపారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు

కడపలోని క్రీడా పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశానికి మండల స్థాయిలో అర్హత కలిగిన విద్యార్థులను సోమ, మంగళవారాల్లో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిక చేస్తున్నట్లు మండల స్పోర్ట్స్ కన్వీనర్ జీవీ రమణ తెలిపారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 22 నుండి 26 వరకు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి 1 ఆగస్టు 2014 నుంచి 30 జూలై 2015 లోపు, 5వ తరగతిలో ప్రవేశానికి 1 ఆగస్టు 2013 నుంచి 30 జూలై 2014 లోపు జన్మించి ఉండాలన్నారు. ఎత్తు, బరువుతో పాటు సామర్థ్య పరీక్షలైన 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు అంశాలలో మండల స్థాయిలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దగ్గరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజేంద్రప్రసాద్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాజేంద్రప్రసాద్‌ను పరామర్శిస్తున్న కల్పన

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్‌ను పామర్రు మాజీ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, పెడన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల రమేష్ హాస్పిటల్లో చికిత్స పొంది ఉయ్యూరు నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేంద్రప్రసాద్‌ను టిడిపి నాయకులు కలసి ఆరోగ్యంపై ఆరాతీశారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఉయ్యూరు మాజీ సర్పంచ్ భ్రమరాంబ, బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపాన శ్రీనివాస్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఆజ్మతుల్లా, బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, కాగిత కొండ, వీరంకి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గేటు ఎదుట ఆక్రమణలు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ముదునూరులో జిల్లా పరిషత్ హైస్కూల్ గేటు ఎదుట స్థలం ఆక్రమణలతో కుచించుకుపోవడంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగుతోంది. హైస్కూల్ ప్రధానగేటు ఎదుట స్థలంలో ఓ వ్యక్తి ఆక్రమించి అక్రమ కట్టడం చేస్తున్నారు. గేటు పక్కనే పక్కాగా గోడలతో నిర్మాణం చేస్తున్నారు. దీంతో స్కూలు వచ్చే విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తులు, తలితండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఆక్రమణపై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శకుంతలాదేవిని వివరణ కోరగా ఆక్రమణ తొలగించాలని గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కట్టడం నిర్మిస్తున్న దృశ్యం

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దోహదం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మానసిక ఆహ్లాదంతో పాటు, శారీరక ఆరోగ్యానికి యోగా తోడ్పడుతుందని ఫెర్టికేర్ ఐవీఎఫ్ సెంటర్ ఆపరేషన్స్ ఏజీఎం అనూష ముదుండి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని ఫెర్టికేర్ నందు యోగా-జుంబా ఈవెంట్ నిర్వహించారు. ఉమెన్స్ డెంటల్ కౌన్సిల్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కోస్టల్ ఏపీ బ్రాంచ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగా, జుంబా వంటి వాటిని సాధన చేయాలన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించి జీవితంలో విజయం సాధించేందుకు యోగా, జుంబా చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. ఫెర్టికేర్ క్లినికల్ హెడ్ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ, యోగా, జుంబా సాధన చేయడం ద్వారా గర్భిణీలకు సుఖ ప్రసవం జరుగుతుందని తెలిపారు. యోగా, జుంబాలను దైనందిన జీవనంలో భాగంగా మార్చుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన, ఆరోగ్యదాయకమైన జీవనం గడపవచ్చని డాక్టర్ ప్రత్యూష సూచించారు. ఈ కార్యక్రమంలో ఐడీఎ కోస్టల్ ఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ టి.గోవర్ధన్, సెక్రటరీ డాక్టర్ రామ్ సునీల్, డబ్ల్యూడీసీ కోస్టల్ ఏపీ ప్రతినిధి డాక్టర్ సీమ తదితరులు పాల్గొన్నారు.

క్లెయిమ్‌ల పరిష్కారానికి ఐసిఐసిఐ చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను సడలించినట్లు సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీతమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతవం వేగవంతం చేసిందన్నారు. క్లెయిమ్ సంబంధిత విచారణలకు సహాయం చేయడానికి కంపెనీ ప్రత్యేకంగా 24 గంటల హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్.బ్రహ్మాజీరావు, కార్యదర్శిగా పి.పద్మజబాల ఎన్నికయ్యారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికలు విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఆదివారం జరిగాయి. ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.సుబ్బారావు వ్యవహరించారు. అసోసియేషన్ కోశాధికారిగా వైవిఎస్ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె.రాజేంద్రప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కె.పురుషోత్తం అభినందించారు. కృష్ణాజిల్లాలో క్రీడలు అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని సంఘ సభ్యులకు సూచించారు. జిల్లాలో ఈ నెలలో ఒలింపిక్ రన్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నూతన అధ్యక్షులు ఎన్.బ్రహ్మాజీ ఈ సందర్భంగా ప్రకటించారు.

సిఎస్ఐ చర్చికి విరాళం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 55వ డివిజన్ వించిపేటలో గల సిఎస్ఐ చర్చ్‌ను అభివద్ధి చేయడానికి సహకరించాలని చర్చ్ పాస్టర్ మరియు చర్చ్ పెద్దలు ఇటీవల కాలంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన వెలంపల్లి శ్రీనివాసరావు ఆదివారం తన కుమార్తె, వెలంపల్లి ఫౌండేషన్ చైర్ పర్సన్ సాయి అశ్విత చేతుల మీదుగా సంఘ పెద్దలకి మరియు పాస్టర్‌కి రూ.4 లక్షలు విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి రాఘవ, కొనకళ్ళ విద్యాధరరావు, స్థానిక కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, బంక విజయ, పల్లె బాబు, బుదాల శ్రీను, వాసా బాబు, కండెల డేవిడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాల విధానాలతో కార్పొరేట్ల చేతుల్లో ప్రజారోగ్యం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న సరళీకరణ విధానాల వల్ల ప్రజారోగ్యం కార్పొరేట్‌పరమైందని, వారు ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ అన్నారు. సిఐటియు ఉద్యమ నిర్మాత పర్సా సత్యనారాయణ శత జయంతి సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఐటియు సామాజిక, సేవా కార్యక్రమాల్లో కూడా ముందుపీఠిన నిలుస్తుందన్నారు. ప్రజల ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన ఫలితంగా ప్రజలకు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాల రక్షణకే కాదని, రక్తదాతల ఆరోగ్యానికి కూడా మంచిదని అన్నారు. ఆరోగ్య వంతులైన వారు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. సామాజిక సేవా దృక్పథంతో సిఐటియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో సిఐటియు అనుబంధ సంఘాలకు చెందిన 23 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం వారందరికీ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి

నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు, విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్, వెస్ట్ సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి వెంకట్రావు, ఇవి నారాయణ, ఈస్ట్ సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి బి రాజు, ఎన్ కోటిబాబు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం. సీతారాములు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం హనుమంతరావు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎల్‌రాజు, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఇ విజయ్, అంగన్‌వాడీ నాయకులు ఎస్ జైనీ రతన్‌కుమారి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పి శ్రీలక్ష్మి, హాకర్స్ యూనియన్ నాయకులు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎంఎన్ పాత్రుడు, టి ప్రభుదాస్, జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ జోసెఫిన్ పాల్గొన్నారు.

జెఇఇ ఫలితాల్లో శారద విద్యాసంస్థలకు ర్యాంకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023 ప్రవేశ పరీక్షా ఫలితాలలో మొగల్‌రాజపురంలోని శారద విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జి.తేజస్వి 120వ ర్యాంకు, పి.ఆనంద్‌రాజ్ 210వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. యం.గణేష్ పవన్ గోకుల్ 1292 ర్యాంకు, కె.రేవంత్ బాబు 3227వ ర్యాంకు, డి.లిఖిత్ కిషోర్ 3744వ ర్యాంకు, జి.జయవర్ధిని 3788వ ర్యాంకు, హరి జోషిత 4668 ర్యాంకు, మహ్మద్ హర్షద్ ఆలీ 4451వ ర్యాంకు, ఎ.కీర్తి 4993వ ర్యాంకు, కె.సిద్ధార్థ 6222వ ర్యాంకు, యం.తేజో రామ విఘ్నేశ్వర్ 7372వ ర్యాంకు, బి.సందీప్‌కుమార్ 8688 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ విధమైన ర్యాంకులు సాధించడానికి చక్కని ప్రణాళిక, అధ్యాపకుల సలహాలు, సూచనలు, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని అన్నారు. శారద విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇంటర్, ఎంసెట్, నీట్ తదితర పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు

అర్షద్ అలీ

సిద్ధార్థ

వర్ధిని

లిఖిత్ కిషోర్

రేవంత్‌బాబు

పవన్ గోకుల్

తెలిపారు. ఇంటర్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని అందుకే తమ విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల అడ్వైజర్ ఈయస్ఆర్‌కె ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు అభినందించారు.

నీట్‌లో అన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇటీవల విడుదలైన నీట్-2023 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో అన్ అకాడమి విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచారని సంస్థ సీఈవో గౌవర్ ముంజల్ తెలిపారు. దేశంలోనే అతి పెద్ద లెర్నింగ్ సంస్థగా అన్ అకాడమి ఉందని తెలిపారు. తమ సంస్థకు సంబంధించి సుమారు 23వేల మంది విద్యార్థులు నీట్ యూజీకి అర్హత సాధించారన్నారు. టాప్ 100లోపు ఆరుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించగా, వెయ్యిలోపు 54 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అంతేకాకుండా ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర టాపర్లుగా ఉన్నారని అన్నింటిలోనూ తమ సంస్థ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తెలిపారు. డాక్టర్ కావాలనే విద్యార్థుల కలలకు అనుగుణంగా అత్యుత్తమ విద్యా బోధన అందిస్తూ ఎంతో మందిని మంచి విద్యా వంతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

డాక్టర్ బొబ్బా రవి కిరణ్స్...

అమెరికన్ కేన్సర్ కేర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ వైద్యులు డాక్టర్ బొబ్బా రవికిరణ్ ఆధ్వర్యంలో సూర్యారావుపేట పుష్ప హోటల్ బస్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'అమెరికన్ కేన్సర్ కేర్'ను ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, గద్దె రామమోహన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు ఆసుపత్రిని సందర్శించి డాక్టర్ బొబ్బా రవికిరణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ బొబ్బా రవికిరణ్ మాట్లాడుతూ కేన్సర్‌కు సంబంధించి

అత్యాధునిక చికిత్సను తమ ఆసుపత్రి ద్వారా అందించనున్నట్లు తెలిపారు. హెమటాలజీ అండ్ బోన్ మారో మార్పిడి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి అత్యాధునిక వైద్య పరికరాల ద్వారా లుకేమియా, లింఫోమా, మల్టీపుల్ మైలోమ వంటి రక్త సంబంధిత వ్యాధులను అతి తక్కువ సమయంలో నిర్ధారించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. హెమటాలజీ, హెమటో అంకాలజీ విభాగాలలో నిరంతర వైద్య సేవలు సుశిక్షితులైన, విశేష అనుభవం గల అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ఎముక మూలుగ మార్పిడి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. మెడికల్ అంకాలజీకి సంబంధించి కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, హార్మోనల్ థెరపీ సేవలను అందిస్తామన్నారు. సర్జికల్ అంకాలజీకి సంబంధించి నిపుణులతో సంక్లిష్టమైన కేన్సర్ కణితుల నిర్మూలనకు చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో అధునాతన వైద్య పరికరాలతో ఐసియు, ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3డి మమోగ్రామ్ ద్వారా మహిళలకు

రొమ్ము సంబంధిత సమస్యలను గుర్తించి చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌జిఎస్ - నెక్ట్స్ జనరేషణ్ సీక్వెన్స్ ద్వారా డిఎన్ఎ పరీక్షలు చేసి కేన్సర్ సోకే అవకాశాలు ముందుగా గుర్తించే వీలుంటుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నగరంలోని తమ ఆసుపత్రిలో అత్యాధునిక బ్లడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. న్యూక్లియిక్ యాసిడ్ టెస్టింగ్ ద్వారా రక్తం ఎక్కించుకునే వారిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి మాలిక్యులర్ రక్త పరీక్షను తమ హాస్పటల్‌లో చేయనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.